ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
రంజాన్ వేళలు | ఇఫ్తార్: 6.36 | సహర్ : 4.43 (ఆదివారం)
**



సూర్యాపేట
3
శనివారం 6 ఏప్రిల్ 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్	18005728980
నల్లగొండ	18004251442
యాదాద్రి	1800 425 7106
సూర్యాపేట	1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర: 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.159	231	261
సూర్యాపేట	రూ. 150	220	250
నల్లగొండ	రూ.159	231	262

ఉష్ణోగ్రత గరిష్ఠం 41.0 | కనిష్ఠం 24.8



గోప్యత గోవిందా

మూలాలు ఇక్కడే !

- తీగ లాగే కొద్దీ కదులుతున్న డొంక
- ఫోన్ ట్యాపింగ్ టీమ్‌తో అంటకాగిన జిల్లా పోలీసుల పాత్ర ఒక్కోటి వెలుగులోకి
- ఇప్పటికే కీలకమైన వ్యక్తులను విచారించిన దర్యాప్తు బృందం
- నల్లగొండలో వార్‌రూమ్ నిర్వహణపై లోతుగా సాగుతోన్న విచారణ

రాష్ట్రంలో ఏ సంచలనం జరిగినా మూలాలు నల్లగొండ జిల్లాలోనే ఉంటున్నాయి. ఒకప్పటి సిమి ఉగ్రవాదుల నుంచి మొదలు మొన్నటి కరోనా.. నిన్నటి ఫోన్ ట్యాపింగ్ వరకూ ఉమ్మడి జిల్లా పేరును సంచలనంగా మారుస్తున్నాయి. హైదరాబాద్‌కు దగ్గరలో ఉండడం, రాజకీయ ఉద్దండులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలవడం తదితర కారణాలు ఏవైనా నల్లగొండ జిల్లా ప్రస్తావన నిత్యం చర్చనీయాంశంగా మారుతూనే ఉంటుంది. ఫోన్‌ట్యాపింగ్‌కు పాల్పడిన ప్రభాకర్‌రావుతోపాటు తిరుపతన్న, భుజంగరావులు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే తొలుత పనిచేశారు. ఇక్కడ ఏర్పడిన బంధంతోనే మళ్లీ ఒక్కటై ట్యాపింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలున్నాయి. అయితే ఈ ట్యాపింగ్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన ఉప ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల సమయంలో జిల్లా నేతల సంభాషణలను రికార్డు చేసి, తమకు కావాల్సిన వారికి అందజేసేందుకు వార్‌రూమ్ లను కూడా ఏర్పాటు చేసినట్లు సమాచారం.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి- నల్లగొండ, భువనగిరి టౌన్)

జిల్లాలోనూ కొనసాగిన ట్యాపింగ్

రాష్ట్రంలో సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన పోలీసుల పాత్ర ఒక్కోటిగా వెలుగులోకి వస్తోంది. నల్లగొండ జిల్లాలో పనిచేస్తున్న ఒక సీఐని ఇప్పటికే విచారించగా, నల్లగొండలో వార్‌రూమ్ ఏర్పాటు చేసినట్లు నిర్ధారించిన భవనంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. తాజాగా ట్యాపింగ్ ఆపరేషన్‌లో పాల్గొన్న ఇద్దరు కానిస్టేబుళ్లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. విచారణ కొనసాగుతున్న కొద్దీ ఇంకా ఎవరెవరు బయటకు వస్తారోననే ఉత్కంఠ పోలీస్ శాఖలోనే కాదు, జిల్లా అంతటా నెలకొంది. అక్రమ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు నల్లగొండ జిల్లా ఎస్పీగా పనిచేశారు. అప్పటి నుంచి ఇక్కడ ఆయనకు ఉన్న పరిచయాలతో సదరు అధికారులను ట్యాపింగ్ టీమ్‌లో చేర్చుకున్నట్లు సమాచారం. పోలీసుల అదుపులో ఉన్న ప్రణీత్‌రావు, తిరుపతన్న సహా ఇటీవల విచారించిన మరో ఇన్‌స్పెక్టర్ సైతం ఇలా పరిచయమైన వారేనని పేర్కొంటున్నారు. జిల్లాలో ప్రధానంగా మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా, సూర్యాపేట జిల్లాలో మేళ్లచెర్వులో మైహోమ్ సిమెంట్స్ పరిశ్రమ విస్తరణ సందర్భంగా, ఆ తర్వాత ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ విస్తృతంగా జరిగినట్లు సమాచారం. నల్లగొండ, మహబూబ్‌నగ ర్ జిల్లాలను ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసుకొని నల్లగొండలోనే ట్యాపింగ్ సెంటర్ నిర్వహించారని, రెండు జిల్లాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకులు, వారు సన్నిహితంగా ఉండేవారి ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. మునుగోడు ఉపఎన్నిక సమయంలో ప్రతిపక్షాలకు చెందిన నాయకుల ప్రతి కదలికను ట్యాపింగ్ ద్వారా గుర్తించి, అప్పటి అధికార పార్టీని అప్రమత్తం చేశారనే ఆరోపణలు ట్యాపింగ్ నేపథ్యంలో కీలకనేతలు చేస్తుండడం గమనార్హం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో కీలక బాధ్యతల్లో ఉన్న నేతలు ఈ ఆరోపణలు చేయడంతో ట్యాపింగ్ వ్యవహారంపై విచారణ సీరియస్‌గా మారుతోంది. జిల్లాలో నెలకొల్పిన వార్‌రూమ్‌లో పనిచేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని గుర్తించారని, వారందరి నుంచి వివరాలు సేకరించే ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతున్నట్లు తెలిసింది. విచారణ అనంతరం ఎవరిపాత్ర ఏమిటనేది నిర్ధారిస్తారని తెలుస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ట్యాపింగ్ బృందంతో కలిసి ఎవరెవరు పనిచేశారు..? ట్యాపింగ్‌లో వీరు చేసిందేమిటనే అంశాలపై ఇప్పటికే పోలీసుల అదుపులోఉన్న నిందితులు చెబుతున్న ప్రకారం ఒక్కొక్కరిని విచారణకు పిలుస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా ట్యాపింగ్ వ్యవహారంలో ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఒక్కో అంశం బయటకు వస్తుండడంతో ఇంకా ఏమేం వెలుగులోకి రానున్నాయనే అంశంపై పోలీసుశాఖలో, రాజకీయవర్గాల్లో ఆసక్తి కొనసాగుతోంది.

జోరుగా కొనసాగుతున్న చర్చ



ఫోన్ ట్యాపింగ్ నిందితుల్లో నలుగురు పోలీస్ అధికారులు గతంలో ఉమ్మడి జిల్లాలో పని చేసిన వారే. ఆ నలుగురిలో ముగ్గురు నేడు కటకటాల పాలుకాగా, మరొకరు విదేశాల్లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే ఆ నలుగురు ఫోన్ ట్యాపింగ్‌లో ప్రధాన నిందితులుగా ఉండడంతో ఉమ్మడి జిల్లాలో వారు పని చేసిన ప్రాంతాల్లోని ప్రజలు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. అలాగే వారి గత ఉద్యోగ నిర్వహణ తీరు, అప్పటి కేసులపై కూడా పలు రకాలుగా విశ్లేషించుకుంటున్నారు. వారితో అప్పట్లో సన్నిహితంగా మెదిలిన పలువురు ఉలిక్కిపడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో సెంట్రల్ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) కేంద్రంగా జరిగి న ఫోన్ ట్యాపింగ్ లో ఉమ్మడి జిల్లా ఎస్పీగా పనిచేసిన టి.ప్రభాకర్‌రావు ప్రధాన నిందితుడిగా ప్రచారం అవుతుండగా, మరో ఇద్దరు అదనపు ఎస్పీ అధికారులు తిరుపతన్న, భుజంగరావు, డీఎస్పీ ప్రణీత్‌రావు ఉమ్మడి జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో పనిచేశారు. అయితే వీరందరూ పలు సందర్భాల్లో తీవ్ర ఆరోపణలను మూటగట్టుకొని పోలీస్ విచారణను ఎదుర్కొన్న నేపథ్యం ఉన్నట్లు రికార్డులు పేర్కొంటున్నాయి.

అర్ధాంతర బదిలీ, నయీం ముఠా ఆగడాలకు సహకరించినట్లు ఆరోపణలు

ఫోన్ ట్యాపింగ్ ఉదంతంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో నలుగురు పోలీస్ అధికారులు గతంలో ఉమ్మడి జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్లలో పలుహోదాల్లో పని చేశారు. వారిలో ఇద్దరి మొదటి పోస్టింగ్స్ యాదాద్రి భువనగిరి జిల్లాలోనే ఉండడం గమనార్హం. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు ఉమ్మడి జిల్లా ఎస్పీగా పనిచేశారు. 2015లో సూర్యాపేటలో జరిగిన కాల్పుల ఘటనల్లో ఒక కానిస్టేబుల్, హోంగార్డు మృతి చెందడం, సీఐ మొగులయ్య గాయపడడాన్ని తీవ్రంగా పరిగణించి న అప్పటి ప్రభుత్వం ఎస్పీ టి.ప్రభాకర్‌రావును అర్ధాంతరంగా సీఐడీ ఎస్పీగా బదిలీ చేసింది. అప్పట్లోనే అతను పలు ఆరోపణలు కూడా ఎదుర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో కటకటాల వెనుక ఉన్న అదనపు ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు కూడా ఉమ్మడి జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో పని చేశారు. ఎస్ఐగా పోలీస్ శాఖలో చేరిన తిరుపతన్న 1992లో భువనగిరి పట్టణంలో ప్రొబెషనరీ ఎస్ఐగా పని చేసిన అనంతరం 1993లో మొదటి పోస్టింగ్ యాదగిరిగుట్ట ఎస్ఐగా పనిచేశారు. అనంతరం భువనగిరి, మిర్యాలగూడ, తుంగతుర్తి, సూర్యాపేట, నల్లగొండ, చౌటుప్పల్, కోదాడ పోలీస్‌స్టేషన్లలో ఎస్ఐ, సీఐగా పనిచేశారు. అనంతరం ఇతర జిల్లాలకు పదోన్నతి బదిలీపై వెళ్లి ఫోన్ ట్యాపింగ్ ఉదంతం వెలుగు చేసే వరకు అదనపు ఎస్పీగా ఉన్నారు. ఉమ్మడి జిల్లాతోపాటు పలు ప్రాంతాల్లో నయీం ముఠా సాగించిన అరాచకాలకు తనవంతు సహకారం అందించేవాడని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే నయీం ఎన్‌కౌంటర్ అనంతరం అతనిని పోలీస్ అధికారులు ప్రశ్నించి విచారణ కూడా జరిపారు. అలాగే ఇటీవలి వరకు జిల్లా అదనపు ఎస్పీగా పనిచేస్తూ ఫోన్ ట్యాపింగ్ కేసులో జైలులో ఉన్న భుజంగరావు 2019 నుంచి 2021 వరకు భువనగిరి ఏసీపీగా పని చేశారు. అదే సమయంలో బొమ్మలరామారం పోలీస్ స్టేషన్ పరిధిలోని హాజీపూర్‌లో జరిగిన ముగ్గురు బాలికల హత్య కేసును చేధించినందుకు ఉత్తమ పోలీస్ అవార్డు కూడా అందుకున్నారు. అయితే అప్పటి ప్రభుత్వంలో, పోలీస్ శాఖలో తనకున్న పలుకుబడితో పలు సివిల్ తగాదాల్లో తలదూర్చి పెద్ద మొత్తంలో వెనకేసుకున్నట్లు అప్పట్లోనే ఆరోపణలు వచ్చాయి. ఫోన్ ట్యాపింగ్ ఉదంతానికి ప్రధాన కారకుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్‌రావు ఉద్యోగ ప్రస్థానం కూడా యాదాద్రి భువనగిరి జిల్లాలోనే ప్రారంభమైంది. అతడి మొట్టమొదటి పోస్టింగ్ 2007లో వలిగొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పనిచేశారు. అనంతరం సంస్థాన్‌నారాయణపురం, 2014 నుంచి 16 వరకు బీబీనగర్ ఎస్ఐగా కూడా పని చేసి ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లారు.



వ్యాపారులు, ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్

రాజకీయ నాయకులు, వ్యాపారులు, ప్రముఖుల ఫోన్లను గత ప్రభుత్వ హయాంలో ట్యాపింగ్ చేసినట్లు వస్తున్న ఆరోపణలు ఉమ్మడి జిల్లాలోనూ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. అప్పటి విపక్షం.. నేటి అధికార పక్షమైన కాంగ్రెస్‌కు చెందిన కీలక నాయకులు ఉమ్మడి జిల్లా నుంచి ఉన్న నేపథ్యంలో వారి ఫోన్లన్నీ ట్యాపింగ్ అయినట్లు ఆ పార్టీ నాయకులు ఆరోపిస్తూ విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. మునుగోడు ఉపఎన్నికలో అప్పటి బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఓటమికి ఫోన్ ట్యాపింగే ప్రధాన కారణమని అప్పటినుంచి ఇప్పటి వరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలు మరోమారు తెరపైకి వచ్చాయి. ఈ మేరకు అప్పటి ఫోన్ ట్యాపింగ్‌పై సమగ్ర విచారణ జరపాలని కిషన్‌రెడ్డి తాజాగా డిమాండ్ కూడా చేశారు. సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వులో ఓ పరిశ్రమ ఏర్పాటుపై జరిపిన ప్రజాభిప్రాయ సేకరణలో కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ ఆధారంగానే ప్రజాభిప్రాయ సేకరణకు ముందే పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకించిన పలువురిని అరెస్ట్ చేయడం, ఫోన్ ట్యాపింగ్ ఉదంతంలో కటకటాల వెనుక ఉన్న తిరుపతన్న గతంలో ఆ ప్రాంతంలో సీఐగా విధులు నిర్వహించిన పరిచయాలతో ఇటీవలి ప్రజాభిప్రాయ సేకరణకు ముందుగా అక్కడే మకాం వేసి ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. తెలంగాణ రియల్ ఎస్టేట్ భూమ్‌లో కీలకమైన యాదాద్రి భువనగిరి జిల్లాలోనూ భూముల క్రయ విక్రయాలపై కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

జగ్జీవన్‌రామ్ జీవితం ఆదర్శనీయం



బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ వెంకటరావు, అదనపు కలెక్టర్ లత

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 5 : బడుగు, బలహీన వర్గాల కోసం శ్రమించిన సంఘ సంస్కర్త బాబుజగ్జీవన్‌రామ్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ ఎస్ వెంకటరావు అన్నారు. శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశంలో వలసవాదానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్రోద్యమ పోరాటంతో పాటు కులనిర్మూలన, సామాజిక సంస్కరణ ఉద్యమాల్లో జగ్జీవన్‌రామ్ ఎంతో కీలకంగా పనిచేశారని కొనియాడారు. జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని స్పష్టం చేశారు. విద్యతోనే జీవితానికి వెలుగు అని చాటి చెప్పిన గొప్ప నాయకుడన్నారు. అంతకుముందు కలెక్టరేట్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, చింతలపాటి చినశ్రీరాములు, గుద్దేటి ఎల్లయ్యమాదిగ, యాతాకుల రాజయ్య, తల్లమల్ల హస్సేన్, వసంత సత్యనారాయణపిళ్లై, దళితసంఘాల నాయకులు పాల్గొన్నారు.

వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

సూర్యాపేట(కలెక్టరేట్): ఉష్ణోగ్రతలు నానాటికీ పెరుగుతుండడంతో వడదెబ్బపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఎస్ వెంకటరావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ లతతో కలిసి వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలను ఆవిష్కరించి, మాట్లాడారు. ప్రజలు ఎండ నుంచి రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృశ్యాలను అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేసి అవగాహన పెంచాలన్నారు. వడదెబ్బ బారిన పడితే 108 నెంబరుకు సమాచారం ఇస్తే సిబ్బంది తక్షణమే బాధితుడి వద్దకు చేరుకొని చికిత్స అందజేస్తోందన్నారు. అవసరమైతే ఆసుపత్రికి తీసుకెళ్తారన్నారు. ప్రతి మండలంలో మెడికల్ ఆఫీసర్, సూపర్‌వైజర్, ఏఎన్ఎంలతో కూడిన బృందం ఏర్పాటు చేశామని, వడదెబ్బపై విస్తృత ప్రచారం చేయాలన్నారు.కార్యక్రమంలో డీటీడీవో శంకర్, డీఎం శర్మ, ఏవో సుదర్శన్‌రెడ్డి, డీఎంహెచ్‌వో కోటాచలం, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి లత, డీపీఆర్‌వో రమేష్‌కుమార్, డీఎస్‌వో మోహన్‌బాబు, డీఎఫ్‌వో రూపేందర్‌సింగ్, వైద్యాధికారులు వెంకటరమణ, కల్యాణ్‌చక్రవర్తి, శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా శ్రీలక్ష్మీనృసింహుడి కల్యాణం



కల్యాణతంతు నిర్వహిస్తున్న వేదపండితులు

మఠంపల్లి, ఏప్రిల్ 5 : మట్టపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మీనృసింహుని క్షేత్రంలో శుక్రవారం స్వామి,అమ్మవార్ల నిత్యకల్యాణాన్ని వేదపండితులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తవత్సలుడైన స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం, నిత్యార్చనలు చేశారు. తర్వాత ఆలయ సంప్రదాయ ప్రకారం ఆర్జిత కైంకర్యాలు జరిగాయి. ఉదయం హోమాధికాలను భక్తిశ్రద్ధలతో చేశారు. తదుపరి కల్యాణతంతు పూర్తి చేశారు. అనంతరం గరుడోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మవారికి కుంకుమార్చన, విశేషపర్వాలు జరిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నూరి మట్టపల్లిరావు, ధర్మకర్త విజయ్‌కుమార్, ఈవో నవీన్, అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు వరుస సెలవులు

- రేపటి నుంచి 9వ తేదీ వరకు
- ధాన్యం తీసుకురావద్దని సూచన

సూర్యాపేట సిటీ, ఏప్రిల్ 5 : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు ఈ నెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి బీవీ రాహుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7న(ఆదివారం) వారాంతపు సెలవు కాగా, 8న (సోమవారం) అమావాస్య, 9న (మంగళవారం) ఉగాది పండుగ నేపథ్యంలో సెలవులు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. సెలవు రోజుల్లో రైతులు ఎలాంటి వ్యవసాయ ఉత్పత్తులను తీసుకురావద్దన్నారు. ధాన్యం తీసుకువచ్చి ఇబ్బందులను పడవద్దని సూచించారు.

ఎగుమతుల్లో జాప్యం.. దారి వెంట ధాన్యం

- మార్కెట్‌లో కాంటా వేసిన 30 వేల బస్తాలు నిల్వ
- ధాన్యం పోయడానికి రైతులకు ఇబ్బందులు
- కాలిబాటల్లో పోసుకుంటున్న వైనం

సూర్యాపేట సిటీ, ఏప్రిల్ 5 : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో కాంటా వేసిన ధాన్యాన్ని ఎగుమతి చేయడంలో ఖరీదుదారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్న ఖరీదుదారులు ఎగుమతి చేయడానికి రోజులు తీసుకుంటున్నారు. మార్కెట్‌లో ఎక్కడ చూసినా కాంటా వేసిన ధాన్యం బస్తాలే దర్శనమిస్తున్నాయి. దీంతో ధాన్యం పోసుకోవడానికి స్థలం లేక కాలిబాటల్లో పోస్తున్నారు. మార్కెట్ నిబంధనల ప్రకారం కాంటా వేసిన వెంటనే బస్తాలను ఎగుమతి చేయాల్సి ఉంది. అయినా కమీషన్‌దారులు, ఖరీదుదారులు పట్టించుకోవడం లేదు.

మార్కెట్‌లో నిల్వ

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో వారం రోజుల కిందట కాంటాలు పూర్తయిన ధాన్యం బస్తాలు సైతం నేటికీ ఎగుమతి చేయలేదు. గురువారం నాటికి సుమారుగా 30 వేల బస్తాలకు పైగా మార్కెట్‌లో నిల్వ ఉన్నాయి. కాంటా వేసిన బస్తాలు మార్కెట్‌లో నిల్వ ఉండటం, వాటిని ఎగుమతి చేయడానికి వీలు లేకుండా కాలిబాటల్లో ధాన్యం పోయడంతో , నిల్వ ఉన్న చోటుకు వాహనాలు వెళ్లే పరిస్థితి లేదు. కాలిబాటల దగ్గర పోసిన ధాన్యం కాంటాలు తర్వాతనే మార్కెట్ యార్డు లోపల ఉన్న కాంటా వేసిన బస్తాలను ఎగుమతి చేయడానికి అవకాశం ఉంటుంది. కాలిబాటల్లో ధాన్యం పోశారనే సాకు చూపి కమీషన్‌దారులు, ఖరీదుదారులు బస్తాలను ఎగుమతులు చేయడం లేదు.

కరువైన అధికారుల పర్యవేక్షణ

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌పై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించింది. మార్కెట్ కార్యదర్శి సూపర్‌వైజర్లు మార్కెట్ కార్యాలయానికే పరిమితమవుతున్నారు. మార్కెట్ యార్డుల్లో నిర్వహిస్తున్న వ్యాపార లావాదేవీలపై అధికారులు ఏమాత్రం దృష్టి సారించడం లేదు. మార్కెట్ నిండా కాంటాలు వేసిన బస్తాలు రోజుల తరబడి నిల్వ ఉండటం, కాలిబాటల్లో రైతులు ధాన్యం పోస్తుండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నా వాటికి పరిష్కారం చూపడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు.

నోటీసులు జారీ చేస్తాం : బీవీ రాహుల్, మార్కెట్ కార్యదర్శి

మార్కెట్‌లో కాంటాలు వేసిన ధాన్యం బస్తాలను ఎగుమతులు చేయకుండా నిల్వ ఉంచిన వ్యాపారస్తుల వివరాలను సేకరిస్తాం. కాంటా పూర్తయిన వెంటనే వాటిని ఎగుమతి చేయాల్సి ఉంటుంది. మార్కెట్ నిబంధనలు విస్మరించి రోజుల తరబడి మార్కెట్‌లో ధాన్యం బస్తాలను ఉంచిన వ్యాపారులకు నోటీసులు ఇస్తాం. ధాన్యం బస్తాలు మార్కెట్‌లో నిల్వ లేకుండా చర్యలు తీసుకుంటాం.





కాంటా వేసినా ఎగుమతుల్లేక మార్కెట్ నిండా కనిపిస్తున్న ధాన్యం బస్తాలు, స్థలం లేక నడకదారిలో ధాన్యం రాశులు పోసిన రైతులు

కేంద్రం ప్రారంభించారు.. కొనుగోళ్లు మరిచారు



పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాశులు

పెన్‌పహాడ్, ఏప్రిల్ 5 : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నా నిర్వాహకుల తీరు అందుకు భిన్నంగా సాగుతోంది. ఈ నెల 1వ తేదీన మండలం కేంద్రంలో చీదేళ్ల పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఎంపీడీవో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దీంతో రైతులు హుటాహుటిన దాదాపు 2 వేల బస్తాల వరకు ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోలు కేంద్రంలో రాశులుగా పోసిఉంచారు. ప్రారంభించిన నాటి నుంచి శుక్రవారం వరకు కొనుగోళ్లు చేపట్టలేదు. రైతులు కేంద్ర నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధింత అధికారులు ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం తగదు: తూముల సోమేశ్వరరావు

ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదు. నిర్వాహకుల అసమర్థతో కొనుగోళ్లు నిలిచిపోయాయి. కొనుగోలు కేంద్రంలోని ధాన్యానికి కాంటాలు ఇంతవరకు వేయకపోవడం విచారకరం. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

సివిల్ సప్లయ్ నుంచి సామాగ్రి రావాలి: సోమ్లానాయక్, కార్యదర్శి

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించింది నిజమే. కానీ, సివిల్ సప్లయ్ శాఖ నుంచి కాంటా, ఇతర సామాగ్రి రావాల్సి ఉంది. అందుకోసమే కొనుగోళ్లు చేయడం లేదు. సోమవారం నుంచి ధాన్యం కొనుగోళ్లు చేపడతాం. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

మట్టి తరలింపును అడ్డుకున్న గ్రామస్థులు





చెరువులో మట్టి తవ్వకాలు చేపట్టిన ప్రాంతం, ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్థులు

కోదాడ రూరల్, ఏప్రిల్ 5 : మండలంలోని గుడిబండ గ్రామం నుంచి మట్టి అక్రమ తరలింపును గ్రామస్థులు శుక్రవారం అడ్డుకున్నారు. కొద్దిరోజులుగా స్థానిక చెరువులో ఎక్స్‌కవేటర్ల ద్వారా మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. కాగా మట్టి తవ్వకాలను నిలిపివేయాలంటూ గ్రామానికి చెందిన కొందరు ఎక్స్‌కవేటర్లకు, ట్రాక్టర్లకు అడ్డు తిరిగి నిరసన వ్యక్తం చేశారు. దీంతో మట్టి వ్యాపారులు పనులు నిలుపుదల చేసి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ మట్టితవ్వకాలపై అధికారులపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసి, ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేయాల్సిన అధికారులు వారిని మరింత ప్రోత్సహిస్తున్నారని ధ్వజమెత్తారు. గ్రామంలో నాలుగు రోజులుగా మట్టి తవ్వకాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ భూమిలో ఇప్పటివరకు తవ్వకాలు జరిపిన వ్యాపారులు అక్కడ తవ్వకాలు పూర్తి కావడంతో చెరువుపై కన్నువేసి తవ్వకాలు చేపట్టారని ఆరోపించారు. చెరువు మట్టిని తవ్వి కోదాడలోని రియల్ఎస్టేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించి మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు.

ఎకరాకు రూ.25 వేలు చెల్లించాలి



బీజేపీ సత్యాగ్రహ దీక్షలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి

కోదాడ, ఏప్రిల్ 5 : కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం అందించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడలోని రంగా చౌరస్తాలో చేపట్టిన రైతు సత్యాగ్రహ దీక్షలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయకుండా, మాయమాటలు చెప్పి రైతులను మోసం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో రైతులు పండించిన పంటలు పూర్తిగా నష్టపోయారన్నారు. ఎన్నికల హామీ మేరకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతు కూలీలకు రూ.12వేలు, రైతు భరోసా రూ.15,000, రూ.500బోనస్ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కోకన్వీనర్ బొలిశెట్టి కృష్ణయ్యయాదవ్, చల్లా శ్రీలతరెడ్డి, అంజియాదవ్, వంగవీటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేలువోలు చిట్టిబాబు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు సాతులూరి హనుమంతురావు, పార్టీ మునగాల మండల అధ్యక్షుడు కృష్ణప్రసాద్, ఓరుగంటి కిట్టు, మునగాల శ్రీను, రౌతు కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంస్కారానికి ప్రతీక రామ్‌రాజ్ కాటన్ వస్త్రాలు

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 5 : దేశ సంస్కృతికి, సంస్కారానికి రామరాజ్ కాటన్ వస్త్రాలు అద్దం పడతాయని మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని హైద రాబాద్ రోడ్డులో నూతనంగా ఆధు నిక హంగులతో అత్యధిక డిజైన్లతో ఏర్పాటుచేసిన రామ్‌రాజ్ కాటన్ వస్త్రాల షోరూంను శుక్రవారం ఆయన మునిసిపల్ వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్‌తో కలిసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి రామరాజ్ కాటన్ వస్త్రాలను కొను గోలు చేశారు. అనంతరం మాట్లాడుతూ రామరాజ్ కాటన్ వస్త్రాలు నాణ్యతకు మారుపేరని, పేరెన్నికగన్న రామ రాజు కాటన్ వస్త్రాలు పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంచడం అభినంద నీయమన్నారు. వివాహాది శుభకార్యాలకు నల్లగొండ పట్టణ ప్రజలు హైద రాబాద్ వంటి పెద్దపెద్ద నగరాలకు వెళ్లకుండా నల్లగొండలోనే కొనుగోలు చేసేలా షోరూమ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రామ్‌రాజ్ కాటన్ వస్త్రాల షోరూంను జిల్లా ప్రజలందరూ ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డిని షోరూం నిర్వాహకులు శాలు వాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో షోరూమ్ ఇన్‌చార్జి రాకేష్, ఏరియా మేనేజర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



రామరాజ్ కాటన్ వస్త్రాల షోరూంను ప్రారంభిస్తున్న మునిసిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

యాదగిరికొండపై వైభవంగా ఏకాదశి పూజలు

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 5: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనర్సింహస్వామివారి ఆలయంలో శుక్రవారం ఏకాదశి పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఉత్సవమూర్తులకు లక్షపుష్పార్చన పూజలు జరిపారు. సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొలిపిన పూజారులు గర్భాలయంలో కొలువుదీ రిన స్వామిఅమ్మవార్లను పంచామృతాలు, తులసీదళాలతో అర్చించారు. ప్రధా నాలయం ముఖమండపంలో కవచమూర్తులను పట్టువస్త్రాలు, ముత్యాలు పొదిగిన బంగారు ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించి సింహాస నంపై అధిష్ఠింపజేశారు. సహస్రనామార్చనలను పఠిస్తూ వివిధ పుష్పమాలిక లతో లక్షపుష్పార్చన చేపట్టారు. అనంతరం ప్రాకార మండపంలో హోమం, నిత్య కల్యాణోత్సవం ఆగమశాస్త్రరీతిలో కొనసాగాయి. అనుబంధ శివాల యంలో కొలువుదీరిన శ్రీపర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామికి నిత్యా ర్చనలు, రుద్రహవన పూజలు శైవాగమ పద్ధతిలో చేపట్టారు. సాయంత్రం ప్రధానాలయంలో ఆండాళ్ అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా కొనసాగింది. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 24,63,333ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏ.భాస్కర్‌రావు తెలిపారు.



ప్రధానాలయంలో లక్షపుష్పార్చన నిర్వహిస్తున్న అర్చకులు

నందికొండలో ఒకటోవార్డుకు
నీటి సరఫరా పునరుద్ధరణ

- కోతులు చనిపోయిన నీటి ట్యాంకు మూసివేత

నాగార్జునసాగర్, ఏప్రిల్ 5 : నల్లగొండ జిల్లా నందికొండ మునిసిపా లిటీలో ఒకటవ వార్డుకు శుక్రవారం నూతన పైప్‌లైన్ నుంచి నీటి సరఫ రాను పునరుద్ధరించారు. 10 రోజుల కిందట దాహార్తి తీర్చుకోవడానికి వెళ్లి మినీట్యాంకులో పడి 30కోతులు మృతి చెందగా, రాజకీయ దుమారం నేప థ్యంలో దిద్దుబాటు చర్యలు చేపట్టారు. మినీట్యాంక్‌ను మూసివేయడంతో పాటు ట్యాంక్ పరిధిలోని కాలనీలోని ఇళ్లకు నేరుగా పైప్‌లైన్ ద్వారా తాగు నీటి సరఫరాను చేస్తున్నట్లు ఈఈ మల్లికార్జున్‌రావు ఒక ప్రకటనలో తెలి పారు. పైప్‌లైన్‌తో నీటిసరఫరాపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.



ఇళ్లకు నేరుగా నీటిసరఫరా చేసేందుకు పైప్‌లైన్ వేస్తున్న ఎన్ఎస్‌పీ సిబ్బంది

విద్యుదాఘాతంతో యువకుడు మృతి


హలీం మృతదేహం

కోదాడ రూరల్, ఏప్రిల్ 5 : విద్యుదాఘాతంతో సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలో యువకుడు మృతి చెందాడు. ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రెడ్లకుంట గ్రామానికి చెందిన మహ్మద్ అబ్దుల్ హలీం(24) సుతారీ పనిచేస్తూ జీవిస్తున్నాడు. పనిలో భాగంగా శుక్రవారం ఉదయం నల్లబండగూడెం గ్రామశివారులోని రామాపురం ఎక్స్ రోడ్డు వద్ద గల షేక్ రహీం కొత్త ఇంటి మీద పనిచేస్తున్నాడు. 11.30 గంటల సమయంలో తన చేతిలో ఉన్న అల్యూనియం ఫాస్టింగ్ బద్దె పైకి లేపాడు. దీంతో ఇంటిపై నుంచి వెళ్తున్న 11 కేవీ విద్యుత్ తీగలకు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. హలీం తండ్రి అబ్దుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



సూర్యాపేట రూరల్, ఏప్రిల్ 5 : రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా రాయినిగూడెం సమీపంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ బాలునాయక్ తెలిపిన వివరాల ప్రకారం మునిసిపాలిటీ పరిధిలోని రాయినిగూడెం సమీపంలోని సెవెన్ హోటల్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. అతడు మతిస్థిమితం లేని వ్యక్తిగా భావిస్తున్నట్లు తెలిపారు. మృతుడి వయస్సు 55 నుంచి 60 ఏళ్లు ఉండొచ్చని, ఎత్తు 5.8 అడుగులు, కోల ముఖం, మృతుడి కాళ్లకు గీత కార్మికుడి మాదిరిగా తాటిచెట్టు ఎక్కిన వ్యక్తిగా కనబడుతున్నట్లు తెలిపారు. వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు సూర్యాపేట రూరల్ సీఐ సురేందర్‌రెడ్డి 8712686006, ఎస్ఐ బాలునాయక్ 8712686030 నెంబరుకు సమాచారం తెలపాలన్నారు.

చికిత్స పొందుతూ క్షతగాత్రురాలు..

కేతేపల్లి, ఏప్రిల్ 4 : నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మహిళ మృతి చెందింది. ఎస్ఐ శివతేజ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలం ఇస్తాళ్ళపురం గ్రామానికి చెందిన ఆమనగంటి అశోక్ తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు. జీవనోపాధి కోసం అశోక్ ట్రాలీ ఆటోను జీహెచ్ఎంసీలో చెత్త సేకరణకు పెట్టాడు. ఈ క్రమంలో నాలుగు రోజుల క్రితం స్వగ్రామం ఇస్తాళ్ళపురంలో నిర్వహించే పండగ కోసం కుటుంబ సభ్యులతో కలిసి ట్రాలీ ఆటోలో బయలుదేరాడు. కార్యక్రమం పూర్తికావడంతో బుధవారం సాయంత్రం ఆటోలో హైదరాబాద్‌కు కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి తిరుగు ప్రయాణమయ్యాడు. మార్గమధ్యలో ఆటో ఇనుపాముల బస్‌స్టేజీ సమీపంలో అదుపు తప్పి పల్టీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో నడుపుతున్న ఆమనగంటి మల్లయ్యతో పాటు అశోక్ తల్లి ఎల్లమ్మ, నాయిని అనంతమ్మ, నాయిని భారతమ్మ, నాయిని ఎల్లయ్య, ఆమనగంటి పూలమ్మలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడ నుంచి మెరుగైన వైద్య సేవల కోసం నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమనగంటి ఎల్లమ్మ(44)మృతి చెందింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివతేజ తెలిపారు.

ప్రభుత్వ వైఫల్యంతోనే కరువు పెరిగింది


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

మిర్యాలగూడ, ఏప్రిల్ 5 : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతోనే రాష్ట్రంలో కరువు తీవ్రత పెరిగిందని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆరోపించారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో శుక్రవారం బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రైతులు ఎకరాకు రూ.25 నుంచి 30వేల వరకు పెట్టుబడి పెట్టి సాగుచేసిన పంటలు ఎండిపోయాయని అన్నారు. సాగునీటి కొరతతో పంట నష్టపోయి పెట్టుబడి కూడా చేతికందక అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్, సూర్యాపేట జనగాం జిల్లాల్లో ఎండి పంటలను పరిశీలించేందుకు మాజీ సీఎం కేసీఆర్ పొలంబాట పట్టగానే ప్రభుత్వం మేల్కొందన్నారు. ఎందుకూ పనికిరాదని రాద్ధాంతం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటిని ఎత్తిపోసి ఎస్సారెస్పీ ద్వారా సీఎం, మంత్రులు నీటిని విడుదల చేశారన్నారు. ప్రాజెక్టులో నీరు నిల్వలేదని చెప్పిన సీఎం, మంత్రులు ఈ రోజు ఎక్కడి నుంచి నీటిని తెచ్చి వదిలారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీసీఎం కేసీఆర్‌ను, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. సాగర్ ప్రాజెక్టు పరిధిలోని నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో సుమారు రెండు లక్షల ఎకరాల్లో సాగు చేసిన వరి పంట నీరు లేక ఎండిపోయిందన్నారు. సాగునీటిని వదిలి పంటలను రక్షించాలని ప్రతిపక్షాలు గగ్గోలుపెట్టినా ప్రభుత్వం పట్టించుకోలేదని, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతులు నిండా మునిగారని ఆరోపించారు. మార్చి నెలలో 12 రోజుల పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పొలాలకు నీళ్లు వదలకుండా పోలీసులను, అధికారులను కాపలాపెట్టి పాలేరు రిజర్వాయర్‌కు నీటిని తీసుకెళ్లారని అన్నారు. జిల్లా మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డిల చేతకానితనం వల్లే ఉమ్మడి జిల్లాకు నీరివ్వకుండా ఖమ్మం జిల్లాకు తీసుకెళ్తున్నారని ధ్వజమెత్తారు. రైతులు, ప్రజలు అల్లాడుతున్నా జిల్లా మంత్రులకు సోయిలేకుండా నిద్రపోతున్నారని విమర్శించారు. ఎడమకాల్వ పరిధిలో 41 ఎత్తిపోతల పథకాలకు నీటిని వదిలి చెరువులు, కుంటలు నింపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి సీఎం, మంత్రులు ఎక్కడి నుంచి వసూలు చేయాలి, ఎప్పుడు ఢిల్లీకి పంపాలన్న తపనతో పని చేస్తున్నారని అన్నారు. 110 రోజుల పరిపాలనను గాలికి వదిలేశారని, ప్రభుత్వ వైఫల్యాలను గత ప్రభుత్వంపై ఆపాదించి పబ్బం గడుపుతున్నారని అన్నారు. శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నియోజవర్గ కేంద్రాల్లో చేపట్టే ధర్నాలు, దీక్షలకు పార్టీ శ్రేణులు, అభిమానులు, రైతులు మద్దతుగా నిలిచి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు యాదగిరిరెడ్డి, రవినాయక్, సైదులుయాదవ్, హతీరాంనాయక్, నర్సింహారెడ్డి, బిక్షంగౌడ్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.


నేరేడుగొమ్ములో ఎన్నికల సన్నాహక సమావేశంలో స్థానిక గిరిజనులతో జానారెడ్డి

అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

చందంపేట, ఏప్రిల్ 5: దేవరకొండ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ము మండలకేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను సుదీర్ఘకాలం నల్లగొండ జిల్లాకు మంత్రిగా పనిచేయడంతో ఈ ప్రాంత సమస్యపై సంపూర్ణ అవగాహన ఉందన్నారు. నేరేడుగొమ్ము మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని, రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలన్నారు.అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ మండలంలోని అంబాభవానీ ప్రాజెక్టు, నక్కలగండి ఎత్తిపోతల పథకాన్ని ఐదేళ్లలో పూర్తిచేసి మండలాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో సీనియర్ నాయకులు జానారెడ్డి సూచనలతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని, ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముక్కమళ్ల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, జడ్పీటీసీ బాలునాయక్, నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమమే ధ్యేయం

మిర్యాలగూడ అర్బన్ : మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని సీతారాంపురం చిన్నమసీద్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్‌విందులో ఎమ్మెల్యే బీఎల్ఆర్, జైవీర్‌రెడ్డి, నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘు వీర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, సంజీవరెడ్డి, రామలింగయ్యయాదవ్, వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్, సలీం, ఆరీఫ్, జానీ, చాంద్‌పాషా, మహబూబ్‌అలీ పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఓటేస్తే నిష్ప్రయోజనం


ప్రచారంలో భాగంగా కార్యకర్తలతో మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్

చిట్యాల, ఏప్రిల్ 5 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటేస్తే ఎటువంటి ప్రయోజనం ఉండదని భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడారు. గల్లీలో, ఢిల్లీలో లేని బీఆర్ఎస్‌కు ఓటేస్తే ఏలాభం ఉండదని, అలాగే కల్లబొల్లి హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఢిల్లీలో ఎలాగూ గెలవదని, ఆ పార్టీకి ఓటేయవద్దని కోరారు. హామీలను అమలుచేయలేక కాంగ్రెస్ ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం పేరుతో ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తోందన్నారు. గతంలో తాను ఎంపీగా భువనగిరి రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులు చేశానని గుర్తు చేశారు. మోదీ సార్థ్యంలో దేశం సురక్షితంగా ఉండడమే కాక సుస్థిర అభివృద్ధి సాధిస్తుందన్నారు. కేంద్రంలో బీజేపీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మహిళలతో ముచ్చటించారు. కార్యక్రమంలో మైల నర్సింహ, కంబాలపల్లి సతీష్, కూరెళ్ల శ్రీను, పొట్లపల్లి నర్సింహ, గంజి గోవర్ధన్, కన్నెబోయిన మహలింగం, జయారపు రామకృష్ణ, మాన శ్రీనివాస్ పాల్గొన్నారు.


ఐలాపురం చెరువులో గిరిజనులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి

సాగర్ నీటితో చెరువులు, కుంటలను నింపాలి

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 5: నాగార్జునసాగర్ ఎడమకాల్వ నీటితో చెరువులు, కుంటలను నింపి తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని ఐలాపురం గ్రామ చెరువులో గిరిజన మహిళలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భజలాలు పూర్తిగా ఎండిపోయాయని, ఫలితంగా సాగు, తాగునీటి సమస్య తీవ్రంగా ఏర్పడిందన్నారు. ముఖ్యంగా వేసవిలో భూగర్భజలాలు అడుగంటిపోవడంతో ఐలాపురం గ్రామస్థులు రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి సాగర్ మెయిన్ కెనాల్ ద్వారా తాగునీటిని తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం సాగర్ ఎడమకాల్వ ద్వారా పాలేరు రిజర్వాయర్‌కు తాగునీటి కోసం నీటిని తీసుకెళ్తున్నారని, అదేవిధంగా నల్లగొండ జిల్లాలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సాగర్ ప్రధానకాల్వ ద్వారా చుట్టుపక్కల ఉన్న చెరువులను, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు. తద్వారా భూగర్భజలాలు పెరిగి తాగునీటి ఎద్దడిని నివారించవచ్చని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సాగర్ నీటితో చెరువులను, కుంటలను నింపి తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బీకార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు రవినాయక్, రాంమ్మూర్తి, నాగేశ్వర్‌నాయక్, శ్రీనునాయక్, వెంకటేశ్వర్లు, జగన్‌నాయక్, బాణావత్ నాగమ్మ, సునీత, లక్ష్మి, నాగమ్మ పాల్గొన్నారు.

గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

ఆలేరు రూరల్, ఏప్రిల్ 5: గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు ఎక్సైజ్ సీఐ దీపిక శుక్రవారం తెలిపారు. బీహార్ రాష్ట్రానికి చెందిన సుజిత్‌సాహ ఆలేరు మండలంలోని రఘునాథ్‌పూర్ గ్రామశివారులో ఏడాదిగా నివాసం ఉంటున్నాడు. ఆలేరులో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు సుజిత్‌సాహను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుడి వద 118 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.2500 ఉంటుందని తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు రాధాకిషన్, నిరోశ, విజయ్, సిబ్బంది ఉన్నారు.

చింతలపాలెంలో..

మేళ్లచెర్వు: గంజాయి విక్రయిస్తున్న మహిళను అరెస్టు చేసినట్లు సూర్యాపేట జిల్లా చింతలపాలెం ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ధర్మాపురంతండాకు చెందిన మహిళ కూలీ పని చేసుకుంటూ, స్నేహితుల ద్వారా గంజాయికి అలవాటుపడింది. కొంతకాలంగా గంజాయి సప్లయ్ చేసే వారి నుంచి అధిక మొత్తంలో కొనుగోలు చేసి, చిన్నచిన్న ప్యాకెట్ల ద్వారా జగ్గయ్యపేట నుంచి ప్యాసింజర్ ఆటోల్లో మేళ్లచెర్వు, చింతలపాలెం మండలాల్లోని పరిశ్రమల్లో పనిచేసే కూలీలకు విక్రయిస్తుంది. అలా గంజాయిని విక్రయించడానికి వెళ్తుండగా గురువారం చింతలపాలెం బస్టాండ్ వద్ద మహిళను పట్టుబడి చేసి 200 గ్రాములు గంజాయిని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

ఆలేరు రూరల్, ఏప్రిల్ 5 : రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు కాగా కారు దగ్ధమైన సంఘటన శుక్రవారం యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరులో చోటుచేసుకుంది. ఎస్ఐ జీ వెంకటశ్రీను తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హన్మకొండ జిల్లా కేంద్రంలోని గోపాల్‌పూర్‌కు చెందిన చొల్లేటి సుధాకర్‌రెడ్డి తన స్నేహితుడికి చెందిన కుమారస్వామి కారును తీసుకొని భార్య రేవతి, సబితతో కలిసి శుక్రవారం ఉదయం హైదరాబాద్‌కు బయలుదేరారు. ఆలేరులోని కందిగడతండా వద్దకు వస్తున్న క్రమంలో కారు అదుపుతప్పి డివైడర్‌ను దాటి అవతలి రోడ్డుపైపు వెళ్లి పల్టీలు కొట్టుకుంటూ వెళ్లి గుంతలో పడిపోయింది. ఈ ఘటనలో కారు డ్రైవర్ వేణుతో పాటు సుధాకర్‌రెడ్డి, రేవతిలకు తీవ్రగాయాలయ్యాయి. ఆలేరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రాథమిక చికిత్స అనంతరం వారిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఈ విషయమై కారు యజమాని కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇదిలా ఉండగా ప్రమాదంలో కారు దగ్ధమైంది.

మృతుడి ఆచూకీ లభ్యం

తిప్పర్తి, ఏప్రిల్ 5 : గుర్తు తెలియని మృతదేహంగా గురువారం వెలుగులోకి వచ్చిన మృతుడి ఆచూకీ తెలిసినట్లు శుక్రవారం నల్లగొండ జిల్లా తిప్పర్తి ఎస్ఐ డీ రాజు తెలిపారు. హైదరాబాద్‌లోని బేగంపేట పరిధిలోని పాటిగడ్డకు చెందిన జోగిని యాదగిరి(38) రెండేళ్లుగా ఫిట్స్‌వ్యాధితో బాధపడుతూ మద్యానికి బానిసై ఇంటి వద్దే ఉంటున్నాడు. మార్చి 30వ తేదీన వారి బంధువుల శుభకార్యం నిమిత్తం తల్లి ఘట్కేసర్‌కు వెళ్లగా మద్యం సేవించిన మైకంలో ఇంటి నుంచి బైటికి వెళ్లిన యాదగిరి ఇంటికి వెళ్లలేదు. అయితే గురువారం తిప్పర్తి మండలం బండ్లవారిగూడెం సమీపంలో స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు తెలిపారు. వారు నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదుచేశారు. శుభ కార్యం నిమిత్తం ఊరు వెళ్లి వచ్చిన తల్లి కుమారుడు కనబడుటలేదని తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇదే క్రమంలో గురువారం మృతదేహం వద్ద లభించిన ఆధార్‌కార్డుతో సమాచార నిమిత్తం తిప్పర్తి పోలీసులు సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించడంతో శుక్రవారం వారి బంధువులు వచ్చి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఫిట్స్‌తో కుమారుడు చనిపోయాడని తల్లి రాములమ్మ నిర్ధారించుకొని చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

ప్రయాణికులతో కిక్కిరిసిన బస్సులు...



నార్కట్‌పల్లి : వరుస సెలవులు, శుభకార్యాలు ఉండటంతో నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ శుక్రవారం సాయంత్రం ప్రయాణికులతో రద్దీ నెలకొంది. హైద్రాబాద్ వైపు వెళ్లే బస్సులు తక్కువగా ఉండటంతో ప్రయాణికులు సుమారు 2 గంటల పాటు ఎదురుచూశారు.

చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలి



మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎస్ఐ రవీందర్‌నాయక్

నేరేడుచర్ల, ఏప్రిల్ 5: చలివేంద్రాల ఏర్పాటుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఎస్ఐ రవీందర్‌నాయక్ కోరారు. పట్టణంలోని రామాపురం రోడ్డులోని సాయి సిరి సూపర్ మార్కెట్ ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించి, మజ్జిగ పంపిణీ చేశారు. పనుల నిమిత్తం పట్టణానికి వచ్చేవారికి తాగునీరు అందించడానికి చలివేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. మరికొంత మంది దాతలు వచ్చి మరికొన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, చింతమళ్ల సైదులు, పాండు, గజ్జల కోటేశ్వరావు, తాళ్ల సురేష్‌రెడ్డి, పెదరాంరెడ్డి, పొనుగోటి శ్రీనివాసరావు, రామకృష్ణ, శ్రీను ఉన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న బల్లూరి స్నేహ

కోదాడటౌన్, ఏప్రిల్ 5: అంబేడ్కర్ ఆశయ సాధన కోసం కేంద్రం(ఆస్క్) ఆధ్వర్యంలో పాలిటెక్నిక్, పోటీ పరీక్షలకు ఇస్తున్న ఉచిత శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలని ఆస్క్ అధ్యక్షురాలు బల్లూరి స్నేహదుర్గయ్య సూచించారు. బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరిం చుకొని కోదాడ ఎంఎస్ కళాశాలలో ఆస్క్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొంది ఎందరో విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగారన్నారు. వేలాది రూపాయలు ఫీజులు కట్టి కోచింగ్ సెంటర్లకు వెళ్లలేని పేదలకు ఆస్క్ ఉచితంగా ఇచ్చే శిక్షణ దోహదపడుతుందన్నారు. ఉచిత శిక్షణకు హాజర య్యే విద్యార్థులకు మెటీరియల్, ఇతర ఖర్చులకు కుడుముల స్వామిదాస్ కుమారుడు రవి రూ.15 వేలు, కలకొండ వెంకటరత్నం రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు మాతంగి ప్రభాకర్‌రావు, కోర్సు డైరెక్టర్ ఎలమర్తి శౌరి, కోఆర్డినేటర్ గంధం బుచ్చారావు, బొడ్డు హుస్సేన్, ఎంఈఎఫ్ రమేష్, నందిపాటి సైదులు, జొన్నలగడ్డ ప్రసాద్, కిరణ్, దేవుడు పిడమర్తి వెంకటేశ్వర్లు, అమరబోయిన గోపి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జనజాతర సభను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్, ఏప్రిల్ 5: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో నిర్వహించే జనజాతర సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, టీపీసీసీ సభ్యుడు దొంగరి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ గొట్టె రామయ్య కోరారు. పట్టణంలోని ఇందిరాభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 6న నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సభకు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, మల్లికార్జున్‌ఖర్గే హాజరవు తారని తెలిపారు. సమావేశంలో నాయకులు గెల్లి రవి, దొంతగాని శ్రీనివాస్, కస్తాల శ్రవణ్, గల్లా వెంకటేశ్వర్లు, కారెంగుల వెంకటేశ్వర్లు, రాము, యోహన్, సావిత్రి, జైలు, కృష్ణ, శంభయ్య, సౌజన్య, ఫణికుమారి, అమర్‌నాథ్‌రెడ్డి, సతీష్, వెంకటనారాయణ, భాస్కర్, బెల్లకొండ శ్రీను, గురవయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

కల్యాణ తలంబ్రాలను సద్వినియోగం చేసుకోవాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్టీసీ సిబ్బంది

మునగాల రూరల్, ఏప్రిల్ 5: శ్రీరామనవమి సందర్భంగా టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో అందజేస్తున్న ముత్యాల తలంబ్రాలను సద్విని యోగం చేసుకోవాలని కోదాడ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీహర్ష కోరారు. మండలకేంద్రంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. భద్రాచలం రాముల వారి కల్యాణ తలంబ్రాలు ఇంటింటికి చేర్చాలనే ఉద్దేశంతో ఆర్టీసీ లాజిస్టిక్స్ ఆధ్వ ర్యంలో ముత్యాలతో కూడిన తలంబ్రాలను కేవలం రూ.151లకే అందజేస్తున్నట్లు తెలిపారు. రాములవారి కల్యాణానికి వెళ్లలేని వారు బుక్ చేసుకుంటే ఇంటి వద్దకే చేర్చే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తలంబ్రాలు బుక్ చేయదలుచుకున్న వారు ఆర్టీసీ కార్గో కోదాడ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రాజశేఖర్ సెల్: 915429869, మునగాలలో కార్గో ఏజెంట్ సెల్: 950250664, దగ్గరలోని కార్గో ఏజెంట్లు, ఆర్టీసీ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

తైక్వాండో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులు

హుజూర్‌నగర్, ఏప్రిల్ 5: హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఇటీవల నల్లగొండలోని ఇండోర్ స్టేడియంలో తైక్వాండో పోటీల్లో ఉమ్మడి జిల్లాస్థాయిలో గోల్డ్‌మెడల్, సిల్వర్‌మెడల్ సాధించారు. విద్యార్థులు నున్నగొప్పుల జైవర్ధన్‌రెడ్డి, గౌతమ్‌కృష్ణ(గోల్డ్‌మెడల్), శ్రీ వర్షిత్, గొల్లగోపు హర్షిత్(సిల్వర్ మెడల్), కీర్తి నిరూప్(బ్రౌన్‌మెడల్) లను గ్రీన్‌వుడ్ ఛైర్మన్ మర్రిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయాలు సాధించాలి



సూర్యాపేటలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కోదాడలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



తుంగతుర్తిలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 5: మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషిచేయాలని పలువురు వక్తలు కోరారు. జిల్లావ్యాప్తంగా శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. సూర్యాపేట మునిసిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కత్తి ఉపేందర్‌మాదిగ, బాషపంగు సత్యం, కొండగడుపుల సూరయ్య, పాతకొట్ల రమేష్, వల్లాస్ శంకర్, కమల్, కోటయ్య, వెంకన్న, రాంబాబు, గురువయ్య, పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నేరేడుచర్ల మండలంలో జగ్జీవన్‌రాం జయంతి నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరావు, బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజమూరి మల్లయ్య, ఇంజమూరి వెంకటయ్య, సరికొండ నాగేశ్వరావు, యడవెల్లి చంద్రయ్య, కొమర్రాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడటౌన్: కోదాడ పట్టణంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గంధం యాదగిరి, లక్ష్మణ్ మాదిగ, గంధం పాండు, శ్రీనివాసరావు, రవీంద్ర, కుడుముల స్వామి, దాసు, గంధం బుచ్చారావు, పులి వెంకటరత్నం, బొడ్డుపల్లి హుస్సేన్, నందిపాటి సైదులు, బాణాల అబ్రహం పాల్గొన్నారు.

గరిడేపల్లి: జై భీమ్ షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జగ్జీవన్‌రావు జయంతిలో మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్, మంద భిక్షం, కొత్తపల్లి రవి, సకిరేకంటి రవి, కనకయ్య, నాగరాజు, శేఖర్, సురేష్, కాశయ్య, సోమయ్య, సతీష్, మట్టయ్య పాల్గొన్నారు.

మద్దిరాల, చిలుకూరు: మద్దిరాల మండల పరిషత్ కార్యాలయం, చిలుకూరులో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు.

నడిగూడెం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఇమాం, సిబ్బంది జగ్జీవన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీఆర్‌టీయూ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ నాయకులు పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గోపిరెడ్డి, వీరబాబు, నరేష్, లక్ష్మీనారాయణ, మధుబాబు, రవీందర్‌రావు, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన్‌కల్: ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీవో శశికళ, సూపరింటెండెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ రూరల్: మండలంలోని గుడిబండలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కుసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, నరోత్తం రెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగరాజు, సైదులు పాల్గొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ముత్యాలు, ఏసోబు, కొండలు, రాంబాబు, వీరబాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయ కులు పెద్దబోయిన అజయ్‌కుమార్, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండా రాజు, ఓరిగంటి సత్యనారాయణ, ఉప్పుల రాంబాబు, మాచర్ల అనీల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మండలకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, బచ్చలకూరి గోపి, బెల్లంకొండ డాంగే, బచ్చలకూరి శ్యాం కుమార్, ప్రసాద్, గొబ్బి సోములు, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్: మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలు సాధించాలని మాజీ జడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ కస్తాల శ్రవణ్, బయ్యారపు రామారావు కోరారు. పట్టణంలోని టౌన్‌హాల్ లోని జగ్జీవన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మీసాల కిరణ్, నాగయ్య, శరత్, లక్ష్మయ్య, బాబు, రవీంద్ర, క్రాంతి, నాగేంద్రబాబు, వీరబాబు, రాము పాల్గొన్నారు. మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తన్నీరు మల్లికార్జున్‌రావు, కస్తాల సైదులు, గల్లా వెంకటేశ్వర్లు, శ్రవణ్, లక్కమళ్ల నాగేశ్వరరావు, వీరబాబు, యోహన్, శ్రీను, దయాకర్, సావిత్రి, బాబురావు, కోటమ్మ, నారాయణ పాల్గొన్నారు.

మఠంపల్లి: మఠంపల్లి, పెదవీడు, రఘునాథపాలెం గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు దేవపంగు ప్రసాద్, ఏసుమళ్ళరాములు, మేడి భుంగయ్య, సైదులు, శ్రీను, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్వోత్తమ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



సూర్యాపేటలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూర్(ఎస్)లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సూర్యాపేటటౌన్, చివ్వెంల, ఏప్రిల్ 5: ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లాకేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొప్పుల వేణారెడ్డి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. చివ్వెంల మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దరావత్ వీరన్ననాయక్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతు భాస్కర్, అబ్దుల్‌రహీం, చెంచల శ్రీనివాస్, ఆలేటి మాణిక్యం, కక్కిరేణిశ్రీనివాస్, భైరు శైలందర్‌గౌడ్, చివ్వెంల మండల నాయకులు ఎల్క నర్సిరెడ్డి, జంపాల అంజయ్య, చింతమల్లరమేష్, సమీర్, జాఫర్‌ఖాన్, కొణతం అప్పిరెడ్డి, సోమిరెడ్డి, లింగారెడ్డి, వేముల చిన్న, వీరబోయిన సైదులు, చాంద్, మహేష్, సుధాకర్, వీరన్న, లలిత్, బీఎస్‌సింగ్, సోమని, మోహన్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్): మండలపరిధిలోని నెమ్మికల్ దండు మైసమ్మ దేవాలయం వద్ద ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కందాళ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు శివ, శ్రీనివాస్, పచ్చిపాల వెంకన్న, పెద్ద వీరారెడ్డి, ముస్కు రామచంద్రారెడ్డి, ఎల్లాచారి, పాండు నాయక్, సత్యనారాయణరెడ్డి, ఎల్లయ్య, అరింపుల రాజు, ప్రతాపరెడ్డి, పురుషోత్తం, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన అజయ్‌కుమార్, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండా రాజు, నాయకులు ఓరిగంటి సత్యనారాయణ, ఉప్పుల రాంబాబు, మాచర్ల అనీల్, ముత్యాల వెంకన్న, తడకమల్ల పరుశురాం, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల: ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నాగెల్లి అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బర్పతి ఉపేందర్, మల్లయ్య, వెంకన్న, సోమయ్య, లింగయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

మద్దిరాల, ఏప్రిల్ 5 : తుంగతుర్తి నియోజకవర్గ పరిధి నాగారం మండలంలోని ఫణిగిరి గ్రామంలో శనివారం నిర్వహించే బీఆర్ఎస్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ఏ రజాక్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశానికి బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి కె. మల్లేష్, మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీరాంరెడ్డి, నర్సింహ్మారావు, లింగారెడ్డి, వెంకన్న, సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పని ప్రదేశాల్లో వసతులు కల్పించాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాగయ్య

నాగారం, ఏప్రిల్ 5: ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు పని ప్రదేశాలలో కనీస వసతులు కల్పించాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కమిటీ సభ్యుడు పేర్ల నాగయ్య డిమాండ్ చేశారు. మండలంలోని పసునూరు గ్రామంలో శుక్రవారం ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. గ్రామాల్లో వేసవిలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు నీడ, మంచినీటి సౌకర్యం కల్పించి రోజుకు రూ.500 చొప్పున వేతనం చెల్లించాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు కనీసం నీడ సదుపాయం లేకుండా మంచీనిటి సౌకర్యం కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వానికి ఎండలో పనిచేయించడం తగదన్నారు. మూడు నెలల నుంచి ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు వేతనాలు అందలేదని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆపార్టి నాయకులు వేల్పుల లక్ష్మయ్య, పరుశురాం, నరేష్, రమేష్, బిక్షయ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించారు



దొడ్డా నారాయణరావును సన్మానిస్తున్న నాయకులు

చిలుకూరు, ఏప్రిల్ 5: చరిత్రలో జరిగిన నిజాలను కప్పిపుచ్చుతూ రజాకార్ సినిమాలో తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించారని సాయుధ పోరాట యోధుడు, సీపీఐ సీనియర్ నాయకుడు దొడ్డా నారాయణరావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకుడు దొడ్డా సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజాకార్లకు వ్యతిరేకంగా హిందూ, ముస్లింలు కలిసి సాయుధ పోరాటంలో పాల్గొన్నారని, అయితే సినిమాలో అందుకు వ్యతిరేకంగా ముస్లింలు హిందువులపై దాడులు చేసినట్లుగా చూపుతున్నారన్నారు. ఈ సందర్భంగా ముస్లింలు నారాయణరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎస్‌కె నయీం, వివిధ పార్టీల నాయకులు కొండా సైదయ్య, అల్సకాని జనార్ధన్, బట్టు శివాజీ, పాషా, షరీఫ్, రఫీ, వివిధ పార్టీల నాయకులు నాగిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారవేత్త కర్నాటి రంగయ్య మృతి బాధాకరం



రంగయ్య భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న జగదీష్‌రెడ్డి

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 5: వ్యాపారవేత్త కర్నాటి రంగయ్య మృతి బాధాకరమని సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గుండెపోటుతో శుక్రవారం మృతిచెందిన రంగయ్య మృతదేహానికి ఆయన నివాసంలో పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి తదితరులు కర్నాటి రంగయ్య మృతదేహానికి నివాళులర్పించారు.

మధ్యాహ్నం లోపు పనులు ముగించుకోవాలి

తిరుమలగిరి రూరల్, ఏప్రిల్ 5: కూలీలు మధ్యాహ్న సమయంలో ఎండలో పనులు చేయకూడదని మండల కమ్యూనిటీ ఆరోగ్యశాఖ అధికారి బిచ్చునాయక్ అన్నారు. మండల పరిధిలోని బండ్లపల్లి గ్రామంలో శుక్రవారం కూలీలకు వడదెబ్బపై అవగాహన కల్పించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఉదయం 10 గంటలలోపు, సాయంత్రం 4 గంటల తర్వాతే పనులకు వెళ్లాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప ఎండలో బయటకు వెళ్లకూడదని తెలిపారు. ఒక వేళ వెళ్లాల్సి వస్తే గొడుగు తీసుకొని, తెల్లటి కాటన్ దుస్తులు ధరించాలన్నారు. తరుచూ మంచి నీరు, ఓఆర్ఎస్ ద్రావణం, మజ్జిగ, నిమ్మ రసం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం లలిత, రజిత, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఆత్మకూర్(ఎస్), ఏప్రిల్ 5: పార్లమెంట్ ఎన్నికలు శాంతి యుతంగా నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని ఆత్మకూర్(ఎస్) ఎస్ఐ సైదులు అన్నారు. మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలు పాతర్లపహాడ్, ఇస్తాళాపురం గ్రామాల్లో శుక్రవారం కవాతు నిర్వహించారు. ఎన్నికల నియమావళిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ సివిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈద్గా వద్ద సదుపాయాలు కల్పించాలి



ఈద్గాను పరిశీలిస్తున్న మైనార్టీ నాయకులు

హుజూర్‌నగర్, ఏప్రిల్ 5: ఈద్గా వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని మైనార్టీ నాయకులు షేక్. బాజీవుల్లా, షేక్. మన్సూర్‌అలీ, షేక్. సైదా కోరారు. ఈద్గాను శుక్రవారం పరిశీలించారు. రంజాన్ సందర్భంగా ఈద్గా వద్ద ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. మంచినీరు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌస్‌ఖాన్, మజీద్, రజాక్ అలీ, షేక్.జాని పాషా, అసన్‌మియా, ఇబ్రహీం, జాన్‌మియా పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ముదిగొండ, ఏప్రిల్ 5: గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వెంకటాపురం వద్ద చోటుచేసుకుంది. కోదాడకు చెందిన గుండు రవి(56)ఖమ్మం నుంచి కోదాడ వైపు వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు..

స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



కోదాడటౌన్, ఏప్రిల్ 5 : కోదాడ పట్టణంలోని స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హైటెక్ చలివేంద్రం వద్ద శుక్రవారం దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు. ట్రస్టు అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో మజ్జిగ దాత చీదేళ్ల కృష్ణమూర్తి, వెంకట సుబ్బారత్నమ్మ, వెంకట సాంబశివరావు, వెంకట సురేష్, వెంకట సతీష్, ట్రస్టు వైస్ ప్రెసిడెంట్ ఓరుగంటి కిట్టు, సాంబశివరావు, సాయి, వెంపటి ప్రసాద్, పైడిమర్రి రామారావు, కాళంగి వెంకటేశ్వర్లు, దేవరశెట్టి శంకర్, కందిబండ నాగేశ్వరరావు, కుక్కడపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



తుంగతుర్తి, ఏప్రిల్ 5: తుంగతుర్తి మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన పూసపల్లి వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతని మిత్రులు శుక్రవారం చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.23వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు వెంకన్న, భోనగిరి జనార్ధన్, మోర సురేష్, మహేష్, సందీప్, శ్రీకాంత్, వినయ్, విజయ్, లోకేష్, దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

కల్యాణ మండపానికి శంకుస్థాపన

నడిగూడెం, ఏప్రిల్ 5: నడిగూడెంలోని కోదండ రామస్వామి ఆలయానికి అనుబంధంగా నిర్మిస్తున్న కల్యాణ మండపానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. దాతల సహకారంతో కల్యాణ మండపం నిర్మిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు బి. వెంకటరత్నం, గజ్జి అప్పరావు, కేవీఎస్ఎన్ గుప్తా, సూరిబాబు, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్‌తో మతసామరస్యం

కోదాడటౌన్, ఏప్రిల్ 5: ఇఫ్తార్ విందులతో మతసామరస్యం వెల్లివిరుస్తుందని తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బడే సాహెబ్, మండల విద్యాధికారి ఎండీ. సలీంషరీఫ్ అన్నారు. శుక్రవారం కోదాడ పెద్ద మసీదులో కోదాడ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో షేక్ జాఫర్, జాకీర్, షేక్ సిద్దిక్, షేక్ ఖాజా మియా, షఫీ, అల్లా బకాష్, పీర్‌సాహెబ్, అబ్దుల్, సత్తార్, హబీబ్, ఖాసీం, అతహర్, పాల్గొన్నారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో అల్పాహారం ప్యాకెట్ల పంపిణీ కోదాడ పెద్ద మసీదు వద్ద ఉపవాస దీక్షలకు అల్పాహారం, ప్యాకెట్లు అందజేసి మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారు.

